**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 11 నవంబరు, 2022.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేయవద్దని గత 638 రోజులుగా నిరసన చేస్తున్న దీక్షా శిబిరంలోని కార్మికులను, నాయకులను మోడీ మెహర్బానీకోసం అరెస్టు చేయడం సిగ్గుచేటు. తెలుగు ప్రజలను అవమానపర్చడమే. ఈ అరెస్టులను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

ప్రధానమంత్రి పర్యటన పేరుతో ప్రశాంతంగా దీక్షలో కూర్చున్న కార్మికులను, నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం. తెలుగు ప్రజలకు అవమానం. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మాంన చేసింది. బిజెపి మినహా వైసిపి సహా అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు ఆందోళన చేస్తున్నాయి. మద్దతు తెలియజేశాయి. వైసిపి ప్రభుత్వం మాత్రం ఒకవైపు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ వద్దంటూనే మరోవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ప్రసన్నం చేసుకోవడానికి అరెస్టులు చేస్తోంది. ఈ ఘటనతో వైసిపి ప్రభుత్వం రెండు నాల్కల ధోరణి స్పష్టంగా వెల్లడవుతోంది. గత 638 రోజులుగా దీక్షలు జరుగుతున్నా విశాఖ నగరం ప్రశాంతంగానే ఉంది, అనేకమంది ప్రముఖులు నగరాన్ని సందర్శించారు కూడా. ప్రధాని పర్యటనకు ఈ దీక్ష ఎటువంటి ఆటంకం కల్గిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావించిందో సమాధానం చెప్పాలి.

అరెస్టయినవారిలో సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి యం.జగ్గునాయుడు, స్టీల్‌ప్లాంట్ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరాము, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ జి. ఆదినారాయణ, ఐఎన్‌టియుసి యం.రాజశేఖర్, స్టీల్‌ప్లాంట్ పోరాట కమిటీ కో-కన్వీనర్ జి.వెంకట్రావు మరికొంత మంది నాయకులు, కార్మికులు ఉన్నారు. ఈ నాయకులందర్నీ విశాఖకు 20-30 కిలోమీటర్ల దూరంలో సబ్బవరం, పెందుర్తి పోలీసు స్టేషన్‌లో పెట్టడం అన్యాయం.

రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై చిత్త శుద్ధితో వ్యవహరించాలని, అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి